వెలిగించండి శాంతిదీపాలు!

ఏనాడో వెలిగించిన మానవాళి భువిలో
ఆనాడే వెలిగింది శాంతి దీపం భూతలిలో
అణుశక్తిని అందాడే గెలిచిన మానవాళి
భవిష్యత్తులు ఆశాజ్యోతిగా వెలిగింది జీవితాలు
ఆశాకు బ్రతికిన అనుదినము నరకుడనీ,
అతడు మాన్యులను ఉసుకుపెట్టి
అనుచరులు పీల్చువాడను,
కోళాహలస్వరాలతో జయాపజయంగా గడిచిన్న
మునులనూ జనులనూ మునిపంట
కాలికి నడవాడనీ -
అందరూ అతనిపై దండెత్తి,
సత్యధర్మాల కృష్ణుల సహాయంతో
అంతిమ విజయం సాధించారనీ
అధం పతనం ఎరుగని అమాయకపు బాలుర,
అమ్మమ్మలు మొదలుకొని,
అన్న ఎరిగిన అనిసిన రాజకీయవేత్తల వరకూ
ధారాళంగా చెప్పుతూ పుంటారు కథలు -
అవిరళంగా భాగవత పారాయణం చేస్తూ
అహరహం పరవిపోతూ పుంటారు వ్యథలు -
కాని,
'ఆ నరకాసురునంతటి కరకు మానినిని సైతం
కనలేని దౌర్భాగ్యపు కాలమా యిది?'
అసురతత్వం ఆడాడ పటాపంచలు కాలేదు -
ఈనాటికీ బ్రతికేవున్నది;
భువిలో ఇంకిన నరకుని ప్రతి రక్తపుచినుకూ
మానవత్వంపై కసి తీర్చుకోవాలనే కవ్వతో
దీవాణువులను ప్రాదిచేసుకొని
అసుర తత్వంగా రూపందాల్చి విజృంభిస్తోంది -
చాపకింద నీరులా సరదాగా పాకుతోంది
నీటిలో చేపపిల్లలా బయ్యిన ఈదుకువస్తోంది -
మానవత్వం దానవత్వానికి దాసోహమంటోంది -
ధరణితలం దద్దరిల్లిపోతోంది -
మానవత్వం మహీతలంపై
బంగారం పంటలు పండించాలని
ప్లానులు గిస్తోంటే
దానవత్వం మారణాయుధాలతో విజృంభిస్తోంది
విధ్వంసకాండకు విఘ్నేశ్వరపూజ చేస్తోంది -
నిర్మాణం మానవతత్వమైతే విధ్వంసం దానవతత్వం
ద్వితీయ ప్రపంచయుద్ధం కారుమేఘంలా కమ్ముకున్నప్పుడు
హిరోషిమా నాగసాకీలపైబడిన
రెండు అణ్వాయుధాల చినుకులతో,
దానవత్వం విజయగర్వంతో వికటాట్టహాసం చేసింది
హాహాకారాలతో ఆక్రందనలతో
మానవత్వం విలవిలాడి మంటగలసిపోయింది -
యుద్ధమే దానవత్వానికి ప్రతిరూపమైతే
అణుయుద్ధం దాని తలదన్నుతుందని
గ్రహించింది మానవత -
కాని,
వైజ్ఞానికశక్తి నాగకన్యలా నాట్యంచేసి
విజయులందరినీ లోగొన్నది -
ప్రపంచయుద్ధ కోలాహలం
ప్రస్తుతానికి అణగిపోయినా,
రాజ్యాధినేతల బుర్రల్లో
రగడ రేపింది అసురత్వం -
అహంకారమతో రాజకీయ క్షేత్రాలలో
అణ్వాయుధాల సస్యం పండించి రాసులు పోశారు -
కప్పలు పొలాలు దున్నుకొనే బక్కరైతులు భూస్వాములకువల
శాస్త్రజ్ఞులు రాజ్యాధినేతలకు బానిసలైనారు
మానవాళి భవిష్యత్తు మా చేతులలోనున్నదని
మా మాట వినకపోతే అణ్వాయుధాలను
హారతికర్పూరంలా వెలిగించేస్తామని
గిలిగింతలతో సంబరాలతో
దీనాలు పలుకుతున్నారు కొందరు
అణ్వాయుధం అవనితల విధ్వంసకమనీ,
మానవులలోని మహితశక్తులు పెంచుకోలేవి
భూతలం నందనవనం చేయమని
బ్రతుకు బంగారం చేసి లోకం సింగారించితే
శాంతి మనకు కొంగు బంగారం కాగలదని,
శాంతిమాత్ర సాగిస్తూ దిగంతాలను సాగిరందని
అహోనిత్యంగా కొందరు -
అవనిలో కలలు కంటున్నారు -
ఆ కలలు నిజం చేయాలని,
అందుకై అనవరతం పాటుపడాలని
అతులితమైన దీక్షలో ప్రతిన జేయండి -
యుద్ధపాంథ సరకాసురుని అంశమని
అందరూ గ్రహించుటకు -
అవనితలం దద్దరిల్లునట్లు
శాంతి యాత్రారంభం ప్రారంభించండి!
మరాప్రపంచపుంధిత సామ్రాజ్యవాదం
ఓడ్చుంచి విజయం సాధిస్తుంటే
సరలోకం నాబగు దిక్కులా కమ్ముకొంటూన్న
సరకాసుర తత్వం అంధకార పటలం
పటాపంచలు పటాపంచలు కాగా
వెలిగించండి శాంతి దీపాలు!!

— ఘట్టి కృష్ణమూర్తి

కలలో దీపావళి

— వి. రా. రా. రావు

సాయంత్రం 6 గంటలయింది. రామూ మెయిన్ రోడ్ వెంట తిరుగుతున్నాడు. రేపే దీపావళి. తుంటాలు కొనడానికి వీధుల్లో పడ్డ జనాలు వస్తూ పోతూ వున్నారు. ఎలా వస్తాయి మరి. తానొక్కడే నిర్భాగ్యుడు. అందుకే రామూ కనిపించాడు. ఏవారికి వారూ! కాని ధర్మం! నిస్సార్థం చెయ్యండి అని చేప్పుకుంటూ మీద నిలబడిపోయిన జనులను ఆపుకుంటూన్నాడు. అందరూ సందుసామాగ్రి కొనుక్కొని బుట్టల్లో పెట్టి తీసుకు పోతున్నారు. ఉదయం నుంచి రామూ అలాగే అడుక్కుంటున్నాడు-దయవల్ని ఎవరైనా ఒక అణా పారేసేవారు కొంతమంది. కొంతమంది ఛీ! పో! అని విసుక్కొనేవారు. అయినా నిరాశ చెందక రామూ అందర్ని అడిగేవాడు.

ఎలాగయితేనేమి 8 గంటలకి రామూ కొన్ని మందు సామాన్లు, పప్పెండు అణాలు సంపాదించాడు. చివరకు రూపాయి అయినా సంపాదించాలనుకున్నాడు ఎనిమిదేళ్ళ రామూ! కాని 11 గంటల వరకూ ఎంత ప్రయత్నించినా పైసా ఏమీ దొరకలేదు. చివరకు దొరికిన వాటితోనే నిరాశగా ఇల్లు చేరాడు.

ఇంత పొద్దోయి ఇంటికొచ్చేవేరా నాయనా! అంటూ అమ్మమ్మ చురక తగిలేలా కోప్పడింది.

రామూ మాట్లాడకుండా గుడ్డలో చుట్టివున్న సామాన్లు, తేలుతోడబ్బులు తీసి అమ్మమ్మకు ఇచ్చాడు. అమ్మమ్మ మహా సంతోషంతో నా బాబే! "చిన్నప్పటి నుంచి నీకిగతి పట్టిందిరా నాయనా! ఏం చేస్తాం"అంటూ బళ్ళో కూర్చున్న రామూ తల నిమిరింది.

రామూ క్రింద పడివున్న సామానులన్నిటినీ ఆత్రంగా చూస్తున్నాడు. ఇది టపాకాయ, ఇది అగ్గిపెట్టె, ఇదో మరి...మరి...పరంగుల మతాబా అంటూ వల్లిస్తున్నాడు.

పకేలే! రేపు పొద్దున్న చూసుకొంటివికాని లేచి కాళ్ళు కడుక్కోరా. బువ్వ పెడతా. చాలా పొద్దోయింది. తినేసి పడుకో అంటూనే ఆమె లేచి వెళ్ళింది. అమ్మమ్మ బువ్వ కంచంలో పెట్టి తెచ్చేలోపునే రామూ కాళ్ళు కడుక్కొని వచ్చి కూర్చున్నాడు. అమ్మమ్మ రామూకి అప్యాయంగా తినిపించింది.

అన్నం తిని రామూ పక్కమీదికి చేరాడు. నిద్రపోదామని ఎంత ప్రయత్నించినా నిద్దురరావటంలేదు. ఎన్నో ఆలోచనలు సుడిగుండాల్లా తిరుగుతున్నాయి మెదడులో. చివరకు మగతగా నిద్దురపట్టింది రామూకి.

నిద్దురలో కలవచ్చింది.

ఆకలలో రామూ - తాను చిన్న గత్తకొడుకు. అవును, నిజంగా తాను చిన్నగత్తకొడుకేగా మరి. తెల్లవారగానే పక్కవీధిలో పిల్లలు టపాకాయలు కాలుస్తుంటే చూద్దామని వెళ్ళాడు - అక్కడ నిలబడి చూస్తున్నాడు. కొంతమంది కొంటెపిల్లలు తన వెనకనే టపాకాయ పెట్టి అంటించారు. ఢం! అనే మోతతో రామూ అదిరిపడి నడుచుకుతూ, పడుతూ పారిపోవాలని చూశాడు. కాని ఆ కొంటె పిల్లలు ఓపట్టాన వదలలేదు. తన చుట్టూ మూగి చేటికీ మాటికీ తనమీద టపాకాయలు వేసేవారు.

ఒంటిమీద అక్కడక్కడ గాయాలు అయినాయి. అయినా ఆ పిల్లలు విడిచి పెట్టలేదు. చుట్టు ప్రక్కల పెద్దవాళ్ళెవరూ లేరు. రామూకి నిజంగా ఏడ్పు వొచ్చింది. తను అక్కడ నిలబడి సందులకు తనను తానే లోలోన తిట్టుకున్నాడు.

[illegible] పక్కింట్ల అమ్మాయికొస్తే [illegible] తోడుకొని అప్పుడు ఒకసారి అంకితిందుగాని అనుకుంటూనే పక్కన నిలబడింది. రామూ ఆ అమ్మాయిని [illegible] చూశాడు. [illegible] ఏడుపు పెట్టుకుంటూ [illegible] వాడం మీద [illegible] అమ్మాయి! అమ్మాయి! అని ఆ మాటలు వస్తూనే వున్నాయి.

ప్రహరించిందిమా! ఆ అమ్మాయి! వెంటనే అమ్మకు దెగిలిచ్చింది. అంతే వరకూ అన్నం పెట్టుకున్న రామూని వదిలి ఆ అమ్మాయిని చూడగానే పారిపోయారు కొంటెపిల్లలు. రామూ కృతజ్ఞతగా మళ్ళాడా అమ్మాయి వేపు నీ పేరు అన్నట్లుగా. ఆ అమ్మాయి సీత అని జవాబిచ్చింది. నా పేరు రామూ అంటూ తనే చెప్పుకున్నాడు మన రామూ.

రా! అంటూ ఆఅమ్మాయి రామూని తన ఇంటికి తీసుకువెళ్ళింది. సీత అమ్మ అక్కడికి వచ్చి ఎవరే ఆ అబ్బాయి, అనడిగింది. సీత జరిగినదంతా చెప్పింది!

సీత అమ్మ పాపం! రా! బాబూ! అంటూ పుత్రంగా స్నానం చేయించి గాయాలకి మందు రాసి కొత్త చొక్కా, కొత్తలాగూ తెచ్చి ఇచ్చింది. రామూ అనితోడుక్కున్నాడు. వాళ్ళన్నుకొన్ని అగ్గిపెట్టెలు ఇచ్చింది. రామూ, సీతతో

దీపాలంకరణం చిత్రం: ఆయాస్య, గుంటూరు

కలిసి అగగుమిగాద కూచుని కబుర్లుచెప్పుకుంటూ సాయంత్రందాకా కాలుచుకున్నాడు. సీత అమ్మ తనకి ఎన్నో టపాకాయలు ఇచ్చింది. రాత్రి ఇంటికి వెళ్ళిపోయేటప్పుడు. సీతను కృతజ్ఞతగా ఒకసారి చూసి వెళ్ళిపోయాడు రామూ.

ఆరాత్రి తాను ఇంటివద్ద కూచుని సీత అమ్మ ఇచ్చినవన్నీ వెలగాలా పెట్టుకొని కాలుస్తున్నాడు. ఇంటిలో అమ్మ కోపంతో వెలగాలా ఉన్న సామాన్లన్నీ అంటుకొన్నాయి. రామూ చొక్కా కూడా అంటుకుంది అంతే రామూ - అమ్మో! అంటూ అరిచాడు.

అమ్మో! అనే అరుపునిని రామూ అమ్మమ్మ ఒక్క ఉదుటున వచ్చింది. కాని రామూ నిద్దరోలు న్నాడు. కుదిపి లేపింది రామూని. అప్పటికి ఈలోగా కంటిలో పడ్డ రామూ - తాను నిద్దరలో అరిచినట్లుగా గ్రహించుకున్నాడు. అనుకో కుండా చొక్కా, కొత్తలాగూలేవు, అన వంటి మీద గాయాలు లేవు తినని రిష్టింబిన సీతా లేదు అంతాకల!

తన కలలు నెమరువేసుకొంటున్న రామూ నవ్వుతూ అమ్మమ్మ వడిలోకి మారాడు. శేష రాత్రి నిశ్చింతగా అమ్మమ్మ ఒడిలోనే నిదురపోయాడు.

చిత్రజగత్తు

ప్రజల ఆరోగ్యం

చిన్నప్పుడు నివాసం పులు అని ఇంగ్లీషులో ఒక సామెత ఉన్నది. ఈ సామెతను ధనికులు అంగీకరించటం ఒక పోవడం, తమ ఆరోగ్యానికి అనుగుణంగా ఎప్పుడూ పెట్టుకుంటూ ఉండటమూ, రోగాలు వస్తే మందుల కోసమూ, డాక్టర్లకోసమూ డబ్బు తగలెయ్యటమూ వారికి అలవాటు పనుక్కు. నేను కార్పొరేట్ విద్యాలయంలో చదువుతుండగా మా పోస్టులు డాక్టరు చికిత్సగురించి ధనికుడు మన్తత్వానికి ఉదాహరణ చెప్పాడు. ఆయన ఒక ధనికుడికి ఒక మందు రాసిచ్చాడట. ధనికుడు డాక్టరు చెప్పిన ప్రకారం పంపితే, మందుల పొట్లాలు ఆరు అణాలకు బిల్లు వేశాట్ట. ధనికుడికి మండిపోయింది. డాక్టరును పిలిచి, "నాకు ఆరు అణాలమందు రాస్తావా?" అని ఎగిరిపడ్డాట్ట. డాక్టరాయనలో ఆ మందు భరించ కనీసంరూపాయిన్నర అనీ, పాపు యజమానిలేని సమయంలో గుమాస్తా తెలియక ఆరణాలకు బిల్లు చేసి ఉంటాడని చెప్పి, పాపువాడితో కూడా ఈ మాటచెప్పి, ధనికుడిచేత అంతడబ్బు ఇప్పించినాడు ఆ పెద్ద

కొడవటిగంటి కుటుంబరావు

మనిషి తృప్తిచెంది మందు తీసుకున్నాట్ట!

కాని పేదవాళ్ళకు ఆరోగ్యమే మహాభాగ్యం. ఈ కాలపు మందులు వారు కొనలేరు. డాక్టర్ల బిల్లులు చెల్లించలేరు. ఏరోజు పనికి పోకపోతే ఆరోజు పోయిలోపిల్లిలేవదు. రోగాలురాకుండా చూసుకోవటం వారికి అత్యావసరం - కనీసం మనదేశంలో అందరికీ ఉచిత చికిత్స లభ్యమయిదా కా. ఆహారమూ, శౌచమూ గురించి జన సామాన్యానికి తప్పక తెలిసివుండాలి. నిజానికి ఈ రెండే జనసామాన్యానికి సులువుగా లభ్యమయేవి కావు. సాధారణంగా పుష్టికాలలో ఉండే విషయాలు వారికి అతీతంగా ఉంటాయి. చౌకగా వుండే ఆహారపదార్థాలూ, సులువుగా లభ్యమయేవీ వాళ్లు తింటారు. మద్రాసు వంటి నగరంలో సయితం మధ్యతరగతి పిల్లలు వీధిలో అమ్మే తినుబండారాలు, ఈ గోలు మునిసిపతి అనడం నేను రోజూ చూస్తాను. పురపాలక శాఖవారు యీ రకం తినుబండారాల అమ్మకం నిరోధించటం నాకు కనిపించలేదు.

దాదాపు 1పతి నగరంలోనూ ముఖ్యపేటలన్నవి సాధారణనామం కలిగి ఉండటమేగాక, ఇతర పేటలు కూడా ముఖ్యపేటలుగానే ఉంటున్నాయి. నగర శౌచం ఏ మాత్రమూ ఉండదు. పురపాలకులు ఉపేక్ష క్షమించరానిదిగా ఉంటుంది. ముసురుపట్టి కాలవలలో ముసుగు నిలవ ఉంటుంది. అందులో అన్నిరకాల క్రిములూ ఆవిర్భవిస్తూ ఉంటాయి. ఇట్లా పుత్రంగా ఉన్నా, ఇంటి పరిసరాలు గలీజుగా ఉంటాయి. ఇక పేదవాళ్ళ గుడిసెలూ, వాటి పరిసరాలూ గురించి చెప్పాలా? వర్షాకాలం అని సరకకూపాలే.

రోగ నివారణకు అవసరమైన ఆరోగ్యవిధులు వారికి సమగ్రంగా తెలిసినట్లయితే వారు అటువంటి పరిసరాలలో నివసించ నిరాకరించి తమ జీవితాలను బాగుచేసుకోవటానికి పోరాటం తలపెట్టి పోరాటం అక్కడే మొదలిస్తారు.

మనూచి, కలరా, సెగా, మలేరియా మొదలైన అంటువ్యాధులు సామాజిక సమస్యలనీ, వాటికి అధికారులు బాధ్యత వహించినవారంతా సామాజికులు తెలుసుకోవాలనీ సర్వత్రా గుర్తించబడుతుంది కాని అధికారులకి సరిగా శోధనాలు తెలియవు కనుక ఏ ముక్కకి పేటలోనో మనూచికి ఎం, కలరాపోబలులు దొరికినదా కా ఎట్టి చర్యలు తీసుకోరు. అప్పుడు వాళ్ళు చేసిన టీకాలన్నీ ఇంజక్షనులు ఇంజక్షనే మందులు పనిచేస్తాయి. ఈ చర్యలు ముందే ఎందుకు తీసుకోరో తెలియదు. టీకాలూ, ఇంజక్షనూ ఒకవారం తరవాతగాని రోగ నిరోధశక్తి నివ్వవు. ఈలోపు గా రోగనిరోధశక్తి దగ్గిపోతుంటుంది.

ఇనాక్యులేషన్ చేసేదగ్గరకూడా భయంకరంగా ఉంటుంది. మూడులు సరిగా స్టెరిలైజు చెయ్యరు. ఇదివరకు టండు ఒక ఉద్యోగి "ఏమండీ మీరు వంకలు ఇండెక్షనులివ్వాలి. శాస్త్రోక్తంగా పోతేఅయిపోనేనా?" అన్నాడు!

కొంత కాలం క్రితం మద్రాసులో ఈగల వారం జరిపారు. ఇది జరిపిన కొద్ది రోజులకు ఈగలు మామూలుకన్న హెచ్చుగా కనిపించాయి. "ఈగల వారం" ఈగల ఉత్పత్తి పెంచటానికి జరిపారా అనిపించింది. తరవాత తెలిసినవారెవరో పత్రికలో వ్రాశారు. ఈగల వారం ఈగలు గుడ్లు పెట్టే రోజులలో జరపక ఆలస్యంగా జరిపారట! ఈగలవారం నిర్ణయించినవాడు ఇక నామిక్స్ గ్రాడ్యుయేటు అయిఉంటాడు!

అధికారుల ధోరణి ఈ విధంగా ఉంటే పేదప్రజలకు ఆరోగ్య విధులు ఏం తెలుస్తాయి? అందుకే కలరా నివారణోపాయాలు తెలుపుతూ "విశాలాంధ్ర"లో పడిన ఉత్తరాలు నాకెంతో సంతోషం కలిగించాయి. కాని తాగేసు కాయమనే శక్తికూడా లేనివాళ్ళు ఎన్నిలేలమంది ఉంటారో అన్న సందేహం ఉండనే ఉన్నది.

గ్రామీణ వర్గంలో ఆరోగ్యం గురించి ఎంత అజ్ఞానం ఉన్నదీ,

అసాధారణమైన స్పర్శజ్ఞానం

మాస్కో, అక్టోబరు 26

నిజ్ని తాగిల్‌లో (యూరల్స్) పని చేస్తున్న ఉపాధ్యాయి నిరోజాకులెషోవాకు అసాధారణమైనస్పర్శ జ్ఞానముంది. ఆమె కళ్ళకు గుడ్డలు కట్టుకుని వార్తాపత్రికలను చేతులతో తడిమి చదవగలదు కార్డులమీద, తపాలా బిళ్లలమీదగల బొమ్మలను పోల్చుకోగలదు; వేళ్ళతో తడిమి వేరువేరు రంగులను కూడా గుర్తించగలదు

తాను ఒక అందుల పాఠశాలలో పని చేస్తున్నప్పుడు యీ స్పర్శజ్ఞానం అలవర్చుకున్నానని ఆమె చెబుతూంది. ఆమెకు దృష్టిలోపం లేదు. —టాస్

అధికారులు చేసే ఏర్పాట్లు ఎంత అవతవకగా ఉండేది నేను కళ్ళారా చూస్తున్నాను. నేను ఉండే కాలనీకి వీధి కొళాయిలు మాత్రమే ఉన్నాయి. కొళాయిలయితే పెట్టారు కాని, వాటిలో నుంచి నీరు రాలేదు. ప్రతి కొళాయి కిందా గొయ్యి త్రవ్వి కొళాయిని అందులోకి దించారు. కోటూ ఆ గుంటలు నీటితో నిండిపోతాయి. కొంచెం అక్కడే బట్టలు ఉతుకుతారు. ఇదెమిటంటే "కొళాయి నీ సొంతమా?" అని అడిగిన సందర్భాలు న్నాయి. మా కాలనీలోనే ఒక ముసలికి పేట ఏర్పాటుచేశారు. దీనికి మా యూలు ముసలికి పేటలకూ తేడా ఏమంటే ఇందులో పెట్రోల్ టాంకులు గలవాయి భారీ నాలు న్నాయి. ఇవి అధికారులు ఏర్పాటుచేసిన ముసికి పేటలు ఎందులోకలరాప్రాదుర్భావమయింది.

కలరా వచ్చిందనగానే అధికారులు నిద్ర లేచారు. కొళాయిలన్ని ముసికి నీటి గుంటలలో ముంచివేస్తుంటేటమూ, ముసికి పేటలవారు ఆ కొళాయిని పగులకొడుతూంటేటమూ మా కాలనీ వెంటనే కొళాయిలు కిట్టి కాయి ఇక మా కాలనికి తాగేనీరు లేదు. దీన్ని ఎక్కడ మంచో తెప్పించి, టాంకులలో పోసి జనానికి ఇవ్వనారంభించారు. నీటికోసం గంటల తరబడి వేచిఉండటానికి ఓపికో, అవకాశమూ లేనివాళ్లు బిందెలు తీసుకుని టాంకులలో ముంచుకోవటానికి కూడా ప్రయత్నించారు?...

"తెలుగువాళ్ళుంటేకలరాయే దాసు వచ్చింది. "వాళ్ళ ఎళ్ళలో ఎవరి పెయ్యవస్తుం. వాళ్లు పెట్టేది తినమను, తింటే కలరా వస్తుంది" అని అమిళ శ్రామికులు తెలుగువాళ్ళ పనిమనుషులకు చెపుతున్నారని నాకు తెలియవచ్చింది.

ఇటువంటి అజ్ఞాన పంకంనుంచి పేదప్రజలు బయటపడ శాశ్వతానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు నడపటం అవసరం



[illegible] గుంటూరు

కుష్ఠువుల డాక్టరుగారిరాక!

మా డాక్టరుగారగు, వైద్యశ్రీ గ్రంథే రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

కడప, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైద్రాబాద్, అనంతపురం, మద్రాస్ పట్టణముల రావ!!!

ప్రజలకు హెచ్చరిక!

తమపట్ల మాడాక్టరుగారి కీర్తిని ఒక మహమ్మదీయుడు నల్లగొండజిల్లాలోను; డాక్టరుగారి గురువుగారు మా గురువుగారు ఒకరే అని, ఒక మహమ్మదీయ వృద్ధుడు కడపజిల్లాలోను; ఆ డాక్టరుగారు మాకిష్యులని ఒక విప్రబ్రాహ్మణుడు గుడివాడలోను, ఒక బ్రాహ్మణుడు గుంటూరు జిల్లాలోను ప్రజలను హెచ్చరించినట్లు, మాకు వార్తలు వచ్చినవి. ఇలాంటి వంచకులను నమ్మి మోసపోవలదని ప్రజలను హెచ్చరించుచున్నాము.

3-11-62 శనివారము
ఆడిటర్ బంగాళా ప్రక్కననున్న ఉడ్‌ల్యాండ్ హోటల్‌లో 1/23 స్టేషన్ రోడ్, కడప.

5-11-62 సోమవారము
రూం. నెం. 7, మెహన్ లాడ్జి, (బస్ స్టాండులో) చిత్తూరు.

6-11-62 మంగళవారము
డాక్టర్ ఆర్. గోపినాథ్‌గారి ఇంటిలో 28, గంగాధర మంటపం వీధి, (మార్కెట్ ఎదుట) తిరుపతి.

8-11-62 గురువారము; 9-11-62 శుక్రవారము
రూ. నెం. 21, గోకుల్ బృందావన్ హోటల్, నెల్లూరు.

11-11-62 ఆదివారము; 12-11-62 సోమవారము
రూం. నెం. 8, మోడరన్ హిందూ హోటల్ (విశ్రాంతి భవనం), పాస్కరోడ్, విజయవాడ.

13—11—62 మంగళవారము
రూం. నెం. 2, వసంతమహాల్ (కాంచి) (పెద్దవంతెన ఎదుటగ) ఏలూరు.

15-11-62 గురువారము; 16-11-62 శుక్రవారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

18—11—62 ఆదివారము
"రాజా క్వార్టర్స్", అల్లిపురం జంక్షన్, వాల్తేరు R. S.

19—11—62 సోమవారము
జి. వి. వి. తెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపంలో, బరంపురం (ఒరిస్సా)

21—11—62 బుధవారము
శ్రీ సమయమంత్రుల సోమరాజుగారి సత్రం, తుని.

23—11—62 శుక్రవారము
రూం. నెం. 5, యూనిక్ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్)

25-11-62 ఆదివారము; 26-11-62 సోమవారము
రూం. నెం 17, శంకర్‌షేర్ హోటల్, అప్జల్‌గంజ్, (గౌలిగూడ కమాన్ దగ్గర) హైద్రాబాద్.

28—11—62 బుధవారము
శాంతి నివాస్ రిఫ్రెషింగ్ రూమ్స్, (విజయ బిల్డింగ్స్) అనంతపురం.

30-11-62 శుక్రవారము, 1-12-62 శనివారము
ఉడ్‌ల్యాండ్స్ హోటల్, 1/23, ఎప్సిస్ ఇల్లియట్స్‌రోడ్, మైలాపూర్, మద్రాసు - 4, ఫోన్ నెం. 086161.

కుష్ఠు, బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు. సప్తసంకత్వము, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెరవ్యాధి), నుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), సన్నపాటివారు లావగుటకు.

సూచన: డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సఫయి చేయబడదు. ఔషధమునకై పూర్తిపైకము ముందుగా చెలించిన వారిపేరు రిజిష్టరు చేసికొని, పరుసంఖ్యలో ఔషధము పంపెదము. సమస్త మొండి వ్యాధులకుకూడ సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు, కోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5 లు

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక: డాక్టరుగారిపద్ధ ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తిమొత్తము చెల్లించి, తీసుకోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20/-లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి పిగ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసుకోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ చేయబడవు.

పోస్ట్ నెం. 22
టెలిగ్రామ్స్ 'అమృత'
మార్కాపురం
కర్నూలుజిల్లా

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రొడక్ట్స్
పి. బి. నెం. 28.